
# భూమి గుండ్రంగానే వుంది



రాజయ్య గుట్టపై తుపాకి చేతపట్టి నిలబడి వున్నాడు. పది గంటలకు వస్తాడన్న మంత్రిగారు ఒంటిగంట దాటినా వస్తున్న సూచనలు లేవు.

పైన ఎండమాడిపోతూ వుంది. కడుపులో ఆకలి దహించివేస్తోంది. ఉదయం ఆ పల్లెటూల్లో చాయ్ నీల్లు తప్ప ఏమి దొరకలేదు.

చెమటతో కాకీ డ్రస్సుతడిచి ఆరింది.

పది గంటలకు మంత్రిగారు వెళ్ళిపోయాక సర్పంచ్ ఇంట్లో భోజనం ఏర్పాటు

పంచుకునేవాడు.

నారుమడిలో మొలక చల్లటం, నాటు సమయంలో కూలీలకు నారు వేయటం 'తెగవాళ్ళు' చేయాల్సిందే.

పొలం దున్నినన్ని రోజులు రోజుకొకరు చొప్పన వంతుల ప్రకారం అరకదున్నపోయేవారు.

దొర జీతగాళ్ళకు చెప్పలు పీరేకట్టి ఇవ్వాలి.

ఏటా 'చచ్చె' దొర పశువుల నుండి తోలుతీసి 'ఊనే'వారు.

ఆవులు, బర్లు, ఎడ్లు, దున్నలు అన్నీ కలిసి వందల సంఖ్యలో వుండే దొర దొడ్లొ కాలం చెల్లిన ముసలివి ఏటా కొన్ని చస్తూనే వుండేవి.

రాజయ్యకు కాళ్ళు నొప్పలు పెడుతున్నాయి.

చేస్తున్నట్లు యస్.ఐ. చెప్పారు. అన్నల ప్రాంతంగా పేరున్నందున ముందు జాగ్రత్తగా గుట్టల మధ్య వున్న దారిలో పోలీసు బందోబస్తు విస్తృతంగా ఏర్పాటు చేశారు.

రాజయ్య ఓ పేద హరిజనుడు, శివయ్యకు ఇద్దరు ఆడపిల్లల తదుపరి కలిగిన ఒకే ఒక మగబిడ్డ.

తండ్రి ఆ ఊరి దొరవద్ద 'తెగ' చేసేవాడు.

జీతం వుండేది కాదు.

మరిమడిలో 'తెగకట్టలు', 'కళ్ళం'లో 'తాలుకుప్ప' తనతోటి 'తెగవాళ్ళ'తో కలిసి

రాజయ్యకు తండ్రిమాటలు పదేపదే గుర్తుకు వస్తున్నాయి.

'రాజన్నా! నీవు బాగా చదవాలి.

మా రోజులు వెట్టి చాకిరీతో గడిచిపోయాయి.

ఈ రోజుల్లో దొరతనం లేదు. ఆ దొరలూ పట్నాలు బట్టారు.

చదువుకున్నోడె ఈనాడు దొర. మనూరు చాకలి పైడితల్లి కొడుకు జగన్నాథం తహసీల్‌దారయ్యాడు. మంగలి రామదాసు కొడుకు పట్నంలో పెద్ద ఉద్యోగం చేస్తున్నాడు.

అంతెందుకూ మనూరు దొరకొడుకు ఎక్కడో పెద్ద చదువులు చదివి వచ్చాడంట. పట్నంలో పెద్ద కంపెనీ పెట్టి 'లచ్చలు' కోట్లు సంపాదిస్తున్నాడంట. మనూరి నుండి ఎందరో 'పొట్టెగాల్లు' పట్నం పోయి దొర కంపెనీలో పనికి కుదిరారు.

జీతాలు బాగానె వున్నాయంట. ఇంటికి కబురు చేశారు.

రాజన్నా! చూశావా? మారుతున్న కాలంలో దొరలు ఎంత తెలివిగా మసులుకుంటున్నారో.

అనాడు తాతల నాటి ఆస్తుల యజమానులుగా వందలాది జనులతో సేవలు చేయించుకున్నారు.

ఈనాడు ఆస్థిని కాక తెలివిని నమ్ముకొని తనతోపాటు వందలాది మందికి ఆధారం చూపిస్తున్నాడు. తాను 'దొర'లా బ్రతుకుతున్నాడు.

రాజన్నా! నువ్వు బాగా చదవాలి.

దొరబాబులా తెల్లబట్టలేసి చేతికర్ర వూపుతూ కార్లలో తిరగాలి.

అది చూసినాక నా'కట్టె' 'కాట్లు' కలవాలి.

అయ్యా! నాకోర్కె తీర్చరా అని దీనంగా కొడుకును చూస్తూ అడిగాడు శివయ్య.

రాజయ్య గుండెల్లో చిన్న నాటనె తండ్రి మాటలు నాటుకున్నాయి.

ప్రతి క్లాసులో ఫస్టు మార్కులతో ప్యాసవుతూ తండ్రికి, గూడెంవాళ్ళకి గర్వ కారణం అయ్యాడు రాజయ్య.

పదవ తరగతి బోర్డు పరీక్షలకు ఎంతో శ్రద్ధగా చదువుతున్నాడు.

తోటి హాస్టల్ విద్యార్థులు తమ భవిష్యత్ మీద శ్రద్ధలేక

సినిమాలకు, జులాయి తిరుగుల్లకు పాల్పడినా రాజయ్య ఒక్క క్షణం వృధా చేసేవాడు కాదు.

స్నేహితుల వత్తిడికి లొంగక వారిని ప్రాథేయపడి తన చదువు కోసం నిద్రాహారాలు మాని ర్యాంకు కోసం ప్రయత్నించసాగాడు.

విధి వక్రించింది.. ఎంతో ఆరోగ్యంగా వుండే శివయ్య గుండె పోటుతో క్షణాల్లో అన్ని బంధాలు తెంచుకుని ఆ లోకం వదిలాడు.

కొడుకును పెద్దహోదాలో చూసి తృప్తిగా చావాలనుకున్న శివయ్య కోరికను దేవుడు నిర్దయగా తుంచేశాడు.

అసలే రోగిష్టి తల్లి

భర్త చావు మరిడమ్మను మరింత కుంగదీసింది.

అక్కలు ఏడుస్తూ అత్తగారిల్ల నుండి వచ్చారు.


రాజయ్యకు వారం రోజుల్లో పరీక్షలు.

విధి విచిత్రం.

కొడుకు ఉన్నతిని మనసారా కోరిన శివయ్య తన చావుతో కొడుకు చదువుకే అంతరాయంగా మారాడు.

ఎంతగా చదువు మీద మనసు లగ్నం చేయాలని ప్రయత్నించినా తండ్రి చూపులు దీనంగా తనను వెంటాడుతున్నట్లు భ్రమ కలిగి చదివేది మనసుకు పట్టేది కాదు.

మొదటి నుండి శ్రద్ధగా చదివినవాడు




ఉప్పునూతుల నర్సింహారెడ్డి

కావటం వల్ల అన్ని సబ్జెక్టుల్లో ఏ ప్రశ్నకైనా జవాబు రాయగలిగాడు.

కాని ఫస్టుక్లాసుకీ, ర్యాంకుకీ మధ్య వుండే అగాధం దాటలేకపోయాడు రాజయ్య.

తల్లి రక్షణ బాధ్యత చదువును పొడిగించనివ్వలేదు.

ఫలితంగా కానిస్టేబుల్ ఉద్యోగంలో చేరాడు రాజయ్య.

తండ్రి కోరినట్లే దొరబాబులా కర్రఊపటం లేదు.

కానిస్టేబిల్‌గా లాఠీకర్ర చేతబట్టాడు.

తండ్రి కోరిన కారుల్లో కాకుండా సెక్యూరిటీ డ్యూటీలో పోలీసు జీబులో తుపాకి బుజాన వేసుకుని తిరుగుతున్నాడు.

అయిదు సంవత్సరాలు గడిచాయి.

ఈలోగా ప్రైవేటుగా డిగ్రీ పరీక్షరాసి ర్యాంకుతో పాసయ్యాడు. ఎం.ఏ పరీక్షలో ర్యాంకు సంపాదించాడు. ఐ.పి.యస్. పరీక్ష రాసాడు. తప్పకుండా పరీక్షలో మెరిట్‌తో పాసవుతానన్న నమ్మకం వుంది.

ఈ అయిదేండ్లలో ఎన్ని అనుభవాలు.

ఈనాటి సమాజంలో, ఈ వ్యవస్థలో దొరలెవరు అనేది తెలుసుకోగలిగాడు.

ప్రజాప్రతినిధులకు గన్‌మెన్‌గా పనిచేశాడు.

అటెండరుకన్నా హీనంగా గన్‌మెన్‌లను ఉపయోగించుకుంటే నోరు మెదపలేదు.

"అయ్యా, అయ్యా" అంటూ చెప్పిన పనెల్లా, చివరకు చెప్పులందించేదాకా చేశాడు.

పరీక్షలు రాయటానికి పర్మిషన్‌కు సి.ఐ. దొర, డి.యస్.పి.దొర, యస్.పి.దొరలను, కాళ్ళుపట్టినంత పనిచేసి పర్మిషన్ పొందాల్సి వచ్చింది.

తండ్రి కోరిక తీర్చటానికి ఆత్మను చంపుకొని పనిచేశాడు.

కొన్నాళ్ళ మంది జిల్లా హెడ్‌క్వార్టరులో డ్యూటీ, గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రుల టూర్‌లో వారి రక్షణకు స్పెషల్‌డ్యూటీ మీద పంపిస్తారు.

ఓపెన్ టాపుజీపులో జనానికి అభివాదం చేస్తూ పయనించే వి.ఐ.పికి వాహనం వెనుక పరుగెత్తుతూ రక్షణ విషయంలో అప్రమత్తంగా వుండాలి.

రాజయ్యకు తండ్రి, తండ్రి కాలం నాటి రోజులు జ్ఞాపకం వచ్చాయి.

దొరలు, పెత్తందార్లు పోవాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు అనే నినాదం జ్ఞాపకం వచ్చి నవ్వుకున్నాడు.

"వంశపారంపర్య దొరలు, పెత్తందార్లు పోయారు.

కొత్త దొరలు, కొత్త వ్యవస్థ వచ్చింది.

ఆనాడు దొర కచ్చడం బండి ముందు, వెనుక వెట్టివాళ్ళు పరుగెత్తారు.

ఈనాడు ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధుల వాహనాల ముందు, వెనుక జనం, క్రిందిస్థాయి ఉద్యోగస్తులు పరుగెడుతున్నారు.

ఆనాడు దొరల బండ్లు పరిమిత సంఖ్యలో వుండి దుమ్ము అంతగా కమ్ముకునేది కాదు.

ఈనాడు వచ్చే నాయకులతో వాహనాలు, వాటితోపాటు అధికారులవి, రక్షణ కోసం వచ్చే ఎస్‌కార్టు వాహనాలు అన్నీ కలసి వందకు వుంటాయి.

అవి కేవలం దుమ్మేకాకుండా వాటి పొగతో వెంటపరుగెత్తే వారిని కాలుష్యంతో కమ్మేస్తున్నాయి.

ఆనాడు దొర వెంటవెళ్ళే పనివాళ్ళకు సమయానికి కడుపు కింత తిండైనా దొరికేది.

ఈనాడు రక్షణ పేరుతో చెట్లు, గుట్టలు పట్టిన మాకు కడుపు మాడ్చుకుని పని చేయాల్సిన ఖర్మ పట్టింది.

చేతిరుమాలుతో ముఖం తుడ్చుకుంటూ పక్కనే వున్న మోహన్‌రెడ్డివైపు చూశాడు. రాజయ్యతోపాటు అతనూ డ్యూటీ చేస్తున్నాడు. ఇద్దరు స్నేహితులు.

మోహన్‌రెడ్డిది దొరల కుటుంబం. బాగా బ్రతికి చెడినవారు.

అతనికో చెల్లివుంది. పేరు శ్రీలత ఎం.ఎస్.సి క్లాస్ తెచ్చుకుంది. ఐ.ఎ.ఎస్‌కు ప్రిపేరవుతుంది.

తనను సమీపించిన మోహన్‌రెడ్డి

"రాజన్నా! నా చెల్లెను వివాహమాడుతావా" అన్నమాటకు రాజయ్య మ్రాన్పడిపోయాడు.

"ఏమిటి నువ్వంటున్నది?" అన్నాడు రాజయ్య ఆశ్చర్యంగా

"అంత ఆశ్చర్యమెందుకు?" నీకన్నా మంచి సంబంధం తేగలనా? " అన్నాడు మోహన్‌రెడ్డి

"అదేంటి. మీరు దొరబిడ్డలు.." వాక్యం పూర్తిచేయలేదు రాజయ్య.

"పిచ్చోడా! ఆస్తులు హరించుకుపోయి పేరుమిగలిన మాకు ఆ పేరు అన్నం పెట్టదు"

నీకు భవిష్యత్ వుంది. నా చెల్లెలూ తెలివికలది.

ఏ టికానా లేని బికారి వెధవకూడా మా కులంలో లక్షలు అడుగుతాడు. కానిస్టేబుల్ నౌకరి చేసే నేను వారికోరిక తీర్చగలనా?

"ఏ తల మాసిన వాడో చేసుకుంటావని ముందుకు వచ్చినా ఆ చదువుల తల్లిని అయోగ్యుని చేతిలో పెట్టలేను" అన్నాడు మోహన్‌రెడ్డి. స్థిర నిశ్చయంతో.

"శ్రీలత చదువు పూర్తయ్యాక..." రాజయ్య మాటలను మధ్యనే తుంచివేస్తూ "రాజా! శ్రీలతకు మంచి

## లాస్ట్‌టూన్స్

### ఫస్ట్‌పార్ట్



*"ప్రియా... నా ప్రేమ రహస్యాలన్నీ నీకు దాచకుండా చెప్పటం నా ధర్మం" అంది గోముగా ఒక భామ, ఒక లవర్‌తో.

"అదేంటి... మొన్ననే చెప్పావుగా..." అన్నాడు అమాయకంగా అతగాడు.

"మొన్న చెప్పింది ఫస్ట్ పార్ట్..." సిగ్గు పడుతూ అందామ్మాయి.

### ఇలా అనుకోలేదు

*ఇద్దరు ఫ్రెండ్స్ సడన్‌గా హైద్రాబాద్‌లో కల్సుకున్నారు. ఆశ్చర్యంతో గాఢంగా ఒకర్నొకరు చూసుకున్నాక, ఇరానీ రెస్టారెంట్లోకెళ్ళి ఛాయ్ తాగుతున్నారు.

ఇంతలో మొదటి వ్యక్తి, రోడ్డు వేపు చూసి చాలా ఆశ్చర్యపోయి "మైడియర్ ఫ్రెండ్... అటు వేపు చూడు... నా జీవితంలో చాలా ఆనందకరమైన సన్నివేశం ఇలా ఎదురవుతుందనుకోలేదు..." అన్నాడు.

"ఏవిటో..." తను కూడా రోడ్డు వేపు చూస్తూ, దారంట వెళ్ళి పోతున్న ఇద్దరు స్త్రీల వేపే చూస్తూ అన్నాడు.



"ఒరేయ్... నా భార్య, ప్రియురాలు... ఇలా కల్సుకుంటారని నేననుకోలేదు" అన్నాడతను.

"ఇలా జరుగుతుందని నేనూ అనుకోలేదు" రెండవ వాడు ముఖం చాటు చేసుకుంటూ అన్నాడు.

— వి. జగన్‌మోహన్.

ఉద్యోగం రావడం ఖాయం. కాని ఫలితమేమిటి? ఆమె స్థాయి ఉద్యోగిని తేవాలన్న కట్నం ఎన్ని లక్షలో!"

పోనీ ఉద్యోగంలేని వాడు ముందుకు వస్తే చేద్దామన్నా ఆమె సంపాదన తింటు న్యూనతా భావంతో ఆమెను మానసిక క్షోభకు గురిచేస్తాడు.

నాకు కులంమీద నమ్మకం ఏనాడో పోయింది. గుణం ప్రధానం.

"అయినా అపరంజి బొమ్మ నా చెల్లి నిన్ను అడగమంటేనే అడుగుతున్నాను. ఎంతైనా దొరబిడ్డకదా. తాను అడగడానికి ఆచారం అడ్డొచ్చింది." అన్నాడు మోహన్ నవ్వుతూ.

శ్రీలతే స్వయంగా అన్నద్వారా తన కోరిక తెలియజేసిందని విన్న రాజయ్య ముఖం పున్నమి చంద్రనిలా వికసించింది.

మోహన్ కోరిన దేవతను కాదనే మూర్ఖున్ని కాను. ఈనాటి నుంచి మనం బావా మరుదులం" అన్నాడు రాజయ్య సంతోషంగా.

ఇద్దరూ చేతులు కలుపుకున్నారు. మోహన్ తనకు నిర్దేశించిన స్థలానికి వెళ్లిపోయాడు.

రాజయ్య టైము చూసుకున్నాడు. రెండు ముప్పై నిమిషాలు. మిట్టమధ్యాహ్నం ఎండ తీవ్రంగావుంది.

వెంట తెచ్చుకున్న మంచినీటి క్యాన్‌లో నీరు ఆహారం బదులుగా కడుపులోకి ఎప్పుడో వెళ్లిపోయింది.

దాహానికి నాలుక పిడచకడుతుంది.

ఇందరిని క్షోభ పెడుతున్న మంత్రిగారి ఆలస్యానికి కారణం తెలిస్తే రాజయ్య తట్టుకోగలడా?

అసలు ప్రోగ్రాం పన్నెండు గంటలకు. కానిసెక్యూరిటీ వాళ్లను ముందే పంపడంకోసం పది గంటలని చెప్పారు.

మంత్రిగారికి టైం ప్రకారం పన్నెండు గంటలకు వెడితే విలువ వుండదట.

కనీసం రెండు గంటలైన నిరీక్షణ వుంటేనే తన విలువ తెలుస్తుందట.

సభాస్థలంలో 12 గంటలకు వుండాల్సిన మంత్రిగారు హైద్రాబాద్‌లో 12 గంటలకు బయల్దేరారు.

మంత్రిగారు మీటింగ్, ఈటింగ్ అన్నీ ముగించుకుని మరల ఈ దారినే వెళ్లిపోయేదాకా రాజయ్యకు డ్యూటీ తప్పదు.

సమావేశస్థలంలో నాయకులకు కడుపులో రైల్లు పరుగెడుతున్నాయి. మంత్రిగారు రానిదే విందు భోజనం చేయలేరు. తామే తయారు చేయించిన చికెన్, మటన్ ఘుమఘుమలు నాసికా రంధ్రాలను పావనం చేస్తున్నాయి.

నిట్టూరుస్తూ అరగంటకోసారి చల్లటి నీరు ఆ వెంటనే వేడి తేనీరు కడుపులోకి పంపిస్తున్నారు.

అదిగో అప్పుడే మంత్రిగారి కారు, దానితోపాటు అధికారుల అనధికారుల వందలాది కార్లు దుమ్ము లేపుకుంటూ, మంత్రిగారి పరపతి చాటుకుంటూ, హారన్ మోతలతో గుట్టమీదున్న రాజయ్య చూస్తుండగా కదిలిపోయాయి.

మళ్లీ ఆ కార్లు తిరుగు ప్రయాణం అయ్యేసమయంకోసం నిస్తేజంగా చూస్తూ, మండే బండపై చతికిల పడ్డాడు.

రాజయ్యలో క్షణక్షణానికి సహనం నశిస్తుంది.

కన్నులు మూశాడు. భగవంతుని స్మరించాడు.

"ఏమిటి స్వామీ! ఒక దొరల బాధ పోతే కొత్త దొరల బాధ సృష్టించావు?

నాకు పోలీస్ ఆఫీసర్ అయ్యే అవకాశం కలిగించు.

బాధలు స్వయంగా అనుభవించిన నేను నాకింది సిబ్బందికైనా అటువంటి ఇబ్బందులు రాకుండా చూస్తానని ప్రమాణం చేస్తున్నాను"

అంటూ కనిపించని దేవునికి తన మొర వినిపించాడు.

వ్యవస్థ మారలేదు. రూపుమార్చుకుంది. ఆనాడు దొరల అధికారం వంశపారంపర్యం. నేటి దొరలు అబ్బో! ఎందరో. ప్రజలతో ఎన్నుకోబడి, అధికారం అనుభవించటానికే పుట్టామనుకునే ప్రజా ప్రతినిధులు, వారికి కొమ్ముకాచే అధికార యంత్రాంగంలోని ఉన్నత అధికారులు, వీరందరి అండతో పెద్ద పెద్ద వ్యాపారాలు చేస్తూ కోట్లు గడించే వ్యాపారస్తులు.

వీరందరూ దొరలే. ఆనాడు అట్టడుగు వర్గాల వారికి దొరలకు అడుగులకు మడుగులొత్తాల్సిన పరిస్థితి.

ఈనాడు ఓటేసిన ప్రజా ప్రతినిధికి, అధికారికి, వ్యాపారికి అందరికీ దాసోహం అనందే సామాన్యుడు బతకలేదు. భూమి గుండ్రంగా ఉందనడానికి ఇంతకన్నా రుజువు కావాలా?

* * *



### విడాకులు

అనిల్‌కపూర్, సన్నీడియోల్ వంటి నటులతో నటించిన ఒకప్పటి హీరోయిన్ పూనమ్ ధిల్లాన్ కొంతకాలం క్రితం అశోక్ ఠకారియా అనే వ్యాపారవేత్తను పెళ్ళి చేసుకుని సినిమాలకు గుడ్‌బై చెప్పింది. ఆమెకు ఒక కొడుకు కూడా పుట్టాడు. తమ ఇద్దరి మధ్యా సహిష్ణుత లేదంటే ఇటీవలే ఆమె భర్త వుండి విడిపోయింది.

### జీనత్ కొత్తప్రేమ

సొగసు సొయగంతో 70వ దశకంలో యువకుల మతులు పోగొట్టిన జీనత్ అమన్ 50 సంవత్సరాల ప్రాయంలో జహీర్ అనే 23 సంవత్సరాల కుర్రాడితో కాస్త చనువుగా వుండటం మొదలెట్టేసరికి ఆమె సంసారంలో కలతలు ఏర్పడ్డాయి. ఆమె భర్త మజ్‌హర్ ఖాన్ అనారోగ్యం కారణంగా అతడ్ని లండన్‌కు తీసుకు వెళ్ళారు. లండన్‌లో ఫామిలీ ఫ్రెండ్‌లా పరిచయమైన జహీర్‌ఖాన్ ఇప్పుడు ఫామిలీ విడిపోయేందుకు కారణమౌతున్నాడు.



